**<u>పత్రికా ప్రకటన</u>** **<u>తేది.04.08.2017.</u>**

## <u>వాటర్‌క్యాన్ డెలివరీ చేస్తు పర్సు దొంగతనానికి పాల్పడిన జువనైల్</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.04.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు పటమట పోలీస్‌స్టేషన్ పరిధి హైస్కూల్ రోడ్డు, రైతు బజారు ఎదురుగా రోడ్డు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఒక జువనైల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో పటమట పోలీస్‌స్టేషన్ పరిది, సనత్ నగర్‌కు చెందిన 17 సంIIల జువనైల్ ది.01.08.2017న మధ్యహ్నాం 2 గంటల సమయంలో పటమట, మారుతీకోపరేటివ్ కాలనీలోని ఒక ఇంటిలో వాటర్ క్యాన్‌లు డెలివరీ చేయడానికి వెళ్ళి ఆ ఇంటిలోని డైనింగ్ టేబుల్ మీద ఉన్న పర్సుతోసహా దానిలో ఉన్న రూ.8,000/-లు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో సిసిఎస్ పోలీసులు జువనైల్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద రూ.7,600/-ల నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు అతన్ని జువనైల్ హోమ్‌కు పంపడం జరిగింది.

-- xx --